Crime News
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

శుక్రవారం 31 జనవరి 2025 | ఉమ్మడి కరీంనగర్ | పేజీలు : 08



### ట్రాఫిక్ పార్క్ ను సందర్శించిన
## కలెక్టర్ పమేలా సత్పతి

**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలకేంద్రంలోని రవాణా శాఖ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ పార్క్ ను గురువారం జిల్లా కలెక్టర్ ప్రమేలా సత్పతి సందర్శించి విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....రోడ్డు ప్రమాదాలు నివారణపై అవగాహన కోసం రావాణా శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ట్రాఫిక్ పార్కు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని,పాఠశాలలు, ఆసుపత్రుల్లాంటి ప్రాంతాల్లో రహదారి నియమాలు ఎక్కడెక్కడ ఏ విధంగా ఉంటాయో పార్కులో ఎర్పాటు చేశామన్నారు. రాష్ట్రంలో ఏ జిల్లాలో లేనివిధంగా ప్రతిష్టాత్మకంగా కరీంనగర్ జిల్లాలోనే దివంగత మాజీ ముఖ్యమంత్రి చొక్కా రావు పేరుతో రహదారిపై వెళ్ళేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు ప్రతి ఒక్కరికీ తెలియజేయాలనే ఉద్దేశంతో ట్రాఫిక్ పార్కును ఏర్పాటు చేశామని తెలిపారు.జిల్లాలోని అన్ని పాఠశాలల్లోని విద్యార్థులకు పార్కును చూపెట్టి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని, విద్యార్థులు తెలుసుకున్న విషయాన్ని పూస్తకాల్లో రాసుకొవాలని అలాగే విద్యార్థులు ఏమి తెలుసుకున్నారో ఉపాద్యాయులు వారి మాటల్లోనే వివరించే విదంగా కార్యక్రమాలు నిర్వహించుకోవాలని సూచించారు.పట్టణాల్లోని పార్కులకంటే గొప్పగా ట్రాఫిక్ పార్కును అభివృద్ధి చేస్తామని ప్రభుత్వ పాఠశాల విద్యార్థుకు ఉచితంగా, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులకు ఎంతో కోంత దర నిర్ణయించి సందర్శనలను ప్రారంభించాలని దీని ద్వారా పార్కును అభివృద్ధి చేయవచ్చుని అధికారులకు సూచించారు.ఇలాంటి కార్యక్రమం ఏర్పాటు చేసిన రావాణా శాఖ కమిషనర్ పురుషోత్తంను అభినందించారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, జిల్లా రవాణా శాఖ కమిషనర్ పురుషోత్తం,ఉప రవాణా శాఖ అధికారి, తహశీల్దార్ విజయ్ కుమార్,ఎంఈఓ అశోక్ రెడ్డి, ఎంపీడీవో విజయ్ కుమార్, రావాణా శాఖ సిబ్బంది, ఉపాద్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితోపాటు మరింత బాధ్యత



**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):**
పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి కమిషనరేట్ ఆర్మడ్ విభాగంలో పనిచేస్తున్న ఎఆర్ కానిస్టేబుల్‌లు హెడ్ కానిస్టేబుల్‌లుగా పదోన్నతి పొందిన సందర్బంగా వారిని కమిషనరేట్ కార్యాలయంలో గురువారం రామగుండం సిపి ఎం.శ్రీనివాస్ అభినందించి, వారి ర్యాంక్ పదోన్నతి చిహ్నంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పదోన్నతులతోనే పోలీసులకు గుర్తింపు, ఉత్సాహం వస్తుందని ఎలాంటి రిమార్క్ లేకుండా మిగిలిన సర్వీసును పూర్తి చేసి విధుల్లో మంచి పనితీరు కనబరిచి మరిన్ని పదోన్నతులు పొందాలని అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కష్టపడి పనిచేసి పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, కష్టపడి పని చేస్తే ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని, ఇప్పటివరకు ఎలాంటి క్రమశిక్షణతో విదులు నిర్వహించారో అదేవిధంగా మిగతా సర్వీస్ పూర్తి చేసి మరిన్ని పదోన్నతులు పొందాలని సూచించారు.

- మిగితా 3లో





### ప్రజా సేవకునిగా అభివృద్ధికి వారధిగా ఎల్లవేళలా
## ప్రజలకు అండగా ఉంటా

**-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

**పెద్దపల్లి జనవరి 31 ( ది క్రైమ్ న్యూస్ )** కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని కెజిన్ ఫంక్షన్ లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల,కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిధిగా హాజరై నాయకులకు, కార్యకర్తలకు పలు సూచనలు చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ. రైతుల పొలాలు తడిస్తే నా కడుపు నిండినంత సంతోషం అవుతుందని అందుకే టేలాండ్ ప్రాంతాలకు శాశ్వతంగా తాగునీరు అందించేందుకు పత్తిపాక రిజర్వాయర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావడం జరుగుతుంది ప్రభుత్వం కూడా పత్తిపాక రిజర్వాయర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం సానుకూలంగా ఉంది.కాల్వ శ్రీరాంపూర్ హుస్సేన్ మియా వాగుకు నిరంతరం సాగునీరు అందిస్తాను అన్నారు. అదేవిధంగా పెద్దపెల్లి బస్సు డిపో ఏర్పాటుకు సహకరించిన సి ఎం రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.పెద్దపల్లి లో 50 పడకల ఆసుపత్రి ని 100 పడకలు చేయడం జరిగింది అన్నారు.ఎం.ఆర్.ఐ, ఇతర సేవలు త్వరలో ఈ ఆసుపత్రి లో జరుగుతాయి అన్నారు.కాల్వశ్రీరాంపూర్ నుంచి పొత్కపల్లి ,గుంపుల,తనుగుల రోడ్ పనులకు నిధులు మంజూరు కాగా పనులు - మిగితా 8లో

### ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు
## అధికారులు సన్నద్ధంగా ఉండాలి

**-స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్దత పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి, జనవరి 30 ( ది క్రైమ్ న్యూస్ )** రాబోయే గ్రామ పంచాయతీ, స్థానిక సంస్థల ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్దత పై అదనపు కలెక్టర్ లు జే.అరుణ శ్రీ, డి.వేణు లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,రాష్ట్రంలో పంచాయతీ స్థానిక సంస్థ ఎన్నికలకు త్వరలో నోటిఫికేషన్ - మిగితా 8లో

## పాఠశాల స్థాయి నుంచే

# ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంపొందించాలి

- కలెక్టర్ పమేలా సత్పతి స్వాతంత్ర్య అమరవీరులకు ఘన నివాళులు
- తిమ్మాపూర్ ఆర్టీఏ కార్యాలయం సందర్శన
- బ్యాచ్‌ల వారీగా విద్యార్థులను ట్రాఫిక్ అవగాహన పార్కుకు తీసుకురావాలని ఆదేశం



**కరీంనగర్ జనవరి 31 ( ది క్రైమ్ న్యూస్ )** దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన వీరులను స్మరించు కుంటూ జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘన నివాళు లర్పించారు. జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి నేతృత్వంలో సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొని స్వాతంత్రోద్యమ అమరులకు శ్రద్ధాంజలి ఘటించారు. అమరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తామనే సంకల్పాన్ని చాటుతూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్(స్థానిక సంస్థలు), లక్ష్మీ కిరణ్(రెవెన్యూ), జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంపొందించాలని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవంలో భాగంగా గురువారం తిమ్మాపూర్ లోని ఆర్టీఏ కార్యాలయం సందర్శించారు. ఈ సందర్భంగా చొక్కారావు పిల్లల ట్రాఫిక్ అవగాహన పార్కును పరిశీలించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు విద్యార్థులకు అనుభవ పూర్వక శిక్షణ ఇచ్చేందుకు ఇక్కడ ట్రాఫిక్ సిగ్నల్స్, ఫుట్ పాత్ లు, స్పీడ్ బ్రేకర్స్, నో ఎంట్రీ, వన్ వే నీ గురించి వివరించే చిత్రాలు ఏర్పాటు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని అన్ని పాఠశాలల విద్యార్థులను బ్యాచ్ ల వారీగా ఈ పార్కు కు తీసుకొచ్చి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఇందుకోసం అవసరమైన ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. ప్రైవేటు పాఠశాలల విద్యార్థుల నుంచి నామమాత్రపు ఫీజు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ఉచితంగా ఇక్కడకు తీసుకురావాలన్నారు. దీంతో రోడ్డుపై ఎలాంటి జాగ్రత్తలు పాటించాలో విద్యార్థులకు తెలుస్తుందన్నారు. ఈ పార్కులో మరిన్ని సౌకర్యాలు కల్పించి అధునాతనంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ట్రాఫిక్ అవగాహన పార్కులో తెలుసుకున్న విషయాలను ఆచరించాలన్నారు. హెల్మెట్, సీటు బెల్ట్ ప్రాధాన్యతను ఇళ్లకు వెళ్లి తమ తల్లిదండ్రులకు వివరించాలన్నారు. ఫీల్డ్ ట్రిప్ లో భాగంగా మండలాల్లోని ప్రతి పాఠశాల విద్యార్థులను ఇక్కడకు తీసుకొచ్చేలా చర్యలు తీసుకోవాలని డీఈఓకు సూచించారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ.. ప్రణాళిక ప్రకారం అన్ని పాఠశాలల విద్యార్థులను ఇక్కడకు తీసుకొస్తే ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రత విషయాలు తెలుస్తాయని పేర్కొన్నారు. పాఠశాల నుంచి బస్సులో తీసుకొచ్చి.. మళ్లీ బస్సులో నే వారి పాఠశాల వద్ద దించాలని సంబంధిత అధికారులకు సూచించారు. డీటీసీ పురుషోత్తం, డీటీఓ చక్రవర్తి శ్రీకాంత్, డీఈఓ జనార్ధన్ రావు, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ అశోక్, రవికుమార్, పాల్గొన్నారు.

## పత్తి కొనుగోళ్లను పరిశీలించిన మార్కెట్ కమిటీ చైర్మన్





- మహాత్మ గాంధీ ఆశయాలను కొనసాగిద్దాం
- గాంధీ చిత్రపటానికి ఘన నివాళులు
- మార్కెట్ లో సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురండి
- మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం

**జమ్మికుంట, జనవరి 30 (క్రైం న్యూస్):** జమ్మికుంట చైర్ పర్సన్ గా బాధ్యతలు స్వీకరించిన పుల్లూరి స్వప్న సదానందం జమ్మికుంట మార్కెట్లో జరుగుతున్న క్రయవిక్రయాలను గురువారం మార్కెట్ కార్యదర్శి మల్లేశం తో కలిసి పరిశీలించారు. ఉత్తర తెలంగాణలోనే రెండో అతిపెద్ద మార్కెట్ గా ప్రసిద్ధి చెందిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ గా పుల్లూరి స్వప్న సదానందం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన తదుపరి రోజు తమ వంతు బాధ్యతగా మార్కెట్లో జరుగుతున్న పత్తి క్రయవిక్రయాలను పరిశీలించడంతోపాటు వేలంపాట జరుగుతున్న విధానాన్ని పరిశీలించి తగు సూచనలను ఇచ్చారు. ఈ సందర్భంగా పుల్లూరి స్వప్న మాట్లాడుతూ జమ్మికుంట మార్కెట్ కు వచ్చే రైతులకు అందుబాటులో ఉంటూ మద్దతు ధర లభించేలా తమ పాలకవర్గం పనిచేస్తుందనీ రైతులను ఇబ్బంది పెట్టే విధంగా ప్రవర్తించినట్టయితే చర్యలు తీసుకుంటామని ఆమె పేర్కొన్నారు. అనంతరం మార్కెట్ ఆవరణంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అనంతరం వారు మాట్లాడుతూ, అహింస మార్గంలో భారతదేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన మహోన్నతమైన వ్యక్తి మహాత్మ గాంధీ అని వారు కొనియాడారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ మనము ముందుకు వెళ్లాలని నేటి యువత మహాత్మా గాంధీని ఆదర్శంగా తీసుకోవాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి పలువురు వ్యాపారులు అర్థిదారుల తో పాటు డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## వోడితల ప్రణవ్ కృషితోనే దళిత బంధు నిధుల విడుదల

**జమ్మికుంట, జనవరి 30(క్రైం న్యూస్):** తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం హుజురాబాద్ నియోజకవర్గ ఇంఛార్జి రాచపల్లి సాగర్ ఆధ్వర్యంలో స్థానిక జమ్మికుంట లోని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ నియోజకవర్గ ఇన్చార్జి వోడితల ప్రణవ్ బాబు కి పాలాభిషేకం చేసిన తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండో విడత నిధుల విషయంలో ప్రత్యేక చొరవ చూపి నిధులు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. హుజురాబాద్ లో దళిత బంధు ప్రారంభం నుండి పలు శాఖల మంత్రులకు కలసి వినతి పత్రాలు ఇస్తూ రెండో విడత వచ్చేంతవరకు తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం ముందు వరుసలో ఉండి సాధించుకోవడం జరిగిందని వారు అన్నారు. అలాగే రెండో విడత మంజూరు విషయంలో ప్రత్యేక చొరవ చూపిన హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి స్థానిక మంత్రివర్యులు పొన్నం



ప్రభాకర్ కి తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల జేఏసీ మైస సాంబయ్య జిల్లా ఉపాధ్యక్షులు పులాల నరేష్ ప్రధాన కార్యదర్శి రాచపల్లి వంశీ జిల్లా ఉపాధ్యక్షులు పోడేటి వేణు జిల్లా కార్యదర్శి సలిగంటి సతీష్ నియోజకవర్గ ఇన్చార్జ్ పాల్గొన్నారు.

## వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో

# ఘనంగా గాంధీ వర్ధంతి వేడుకలు




**జమ్మికుంట, జనవరి 30(క్రైం న్యూస్ ):** మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని గాంధీ చౌరస్తాలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పాలాభిషేకం చేసి ఘన నివాళులు అర్పించిన వాసవి క్లబ్ సభ్యులు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు అయితు రమేష్ గుడివాడ వెంకట సతీష్ లు మాట్లాడుతూ, అహింస మార్గాన భారతదేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన మహానుభావుడు మహాత్మ గాంధీ అని వారు కొనియాడారు, హింసకు తావు లేకుండా అహింసతో ఏదైనా సాధించవచ్చును అని నిరూపించిన గొప్ప నాయకుడు మహోన్నతమైన వ్యక్తి మహాత్మా గాంధీ అని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. అలాంటి మహాత్మ గాంధీ చూపిన దారిలో ప్రతి ఒక్కరూ నడవాలని భవిష్యత్తులో ఆయన చూపిన మార్గంలో ముందుకు వెళ్లాలని వారు తెలిపారు. అనంతరం వాసవి క్లబ్ సభ్యులు పట్టణంలోని ప్రభుత్వ హాస్పటల్ కు వెళ్లి అక్కడ ఉన్న రోగులకు పండ్లు పాలు మిఠాయిలు అందించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు అయితు రమేష్ ,ప్రధాన కార్యదర్శి గుడివాడ వెంకట సతీష్ కోశాధికారి రేణికుంట రాజు జిల్లా బాధ్యులు వ్యాంసాని రమేష్ గందే ప్రవీణ్ రావికంటి నీలకంఠం అయిత సుధాకర్ వాసవి క్లబ్ సభ్యులు ఎలిమెల్ల రాజేంద్రప్రసాద్ అవోప అధ్యక్షుడు నర్సయ్య శ్యామ్ కిషోర్ భూపతి సంతోష్ కాస%శీ% నగేష్ చిదురాల శ్రీనివాస్ తదితర వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి మంచి బుద్ధి ప్రసాదించాలి

**కరీంనగర్, జనవరి 30(క్రైం న్యూస్ ):** బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మాజీ మంత్రి కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ ఆదేశాను సారంకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 420 రోజులు గడిచినా ఇచ్చిన 420 హామీలను నెరవేర్చలేదంటూ కరీంనగర్ లో బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో కోతి రాంపూర్ లోని గాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు జివి. రామకృష్ణారావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు అసమర్ధ కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరిపించాలంటూ కోతిరాంపూర్ లోని గాంధీజీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు.

# విద్యార్థులకు లెప్రసిపై అవగాహన కల్పించిన డిఎంహెచ్ఓ

**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆద్వర్యంలో విద్యార్థులకు స్పర్శ లెప్రేసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా అడిషనల్ డిఎం హెచ్ఓ డా.సుదా రాజేంద్ర ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.....విద్యార్థులకు ఉపాధ్యాయులకు జనవరి 30 నుండి ఫిబ్రవరి13వ తేదీ వరకు మండలంలోని ప్రతి పాఠశాలలో తప్పనిసరిగా స్పర్శ అవగాహన కార్యక్రమం నిర్వహించాలని, లెప్రసి గురించి భయపడకుండా శరీరంపై రాగి కలర్ లో ఉన్న మచ్చలు, తెలుపు మచ్చలు స్పర్శ లేకుండా ఉంటే వెంటనే స్థానిక



వైద్యాధికారి దగ్గరికి వెళ్లి చూయించుకోవాలని తెలియజేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు తప్పనిసరిగా తమ తమ ఇండ్లలో లేప్రసి పై చర్చిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకుంటూ ప్రతిరోజు ఉదయం ప్రార్థన సమయంలో తప్పనిసరిగా లెప్రసీ గురించి తెలియజేయలన్నారు. కార్యక్రమంలో డా.నిఖాత్,డిఎస్ఎంఓ.డా.సల్మాన్, డా.సౌమ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, జ్యోతి,డిఎంపీఓలు కే.ప్రభాకర్ రావు,ఎం.కృపాలదేవి, సిహెఓ.బి.రాజు నాయక్,సూపర్ వైజర్ స్నేహలత,ఏఎన్ఎంలు బి.పావని,బి.సరోకా,కె.కృష్ణవేణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేవంత్ అన్న మాట..... నీళ్ల మూట

( మద్యం అమ్మకాలపై ప్రత్యేక కథనం)

ఉప్పల శ్రీనివాస్ ది క్రైమ్ న్యూస్ స్టేట్ బ్యూరో :- కెసిఆర్ పాలనలో మద్యం ఏరులై పారిందని, యువతరం మద్యానికి బానిసై నిర్వీర్యమైపోయిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజా పాలన ఏర్పాటు చేసి లిబెల్టు షాపుల్నిలి పూర్తిగా నిర్మూలిస్తాం... నిషేధిస్తాం... అని చెప్పి ప్రజాపాలనలో బెల్ట్ షాపుల్ని నిషేధించినా కూడా నేడు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తూనే ఉన్నాయి. బెల్ట్ షాపులను నిషేధించే చర్యలు రాష్ట్రంలో భూతద్దంలో కాదు కదా లిమైక్రోస్కోపుతోలి వెతికినా కూడా కనిపించడం లేదు. ఏరులై పారడం కాదు... సునామీలా నేడు ప్రజలను ముంచెత్తుతున్న తీరును చూసి ప్రభుత్వమే వైన్ షాపుల ద్వారా బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్నదని, లితిట్టను పోరా గాడిదలి లికొడకాలి అన్న సామెత లాగా ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని జనం గుసగుసలాడుతున్నారు.

**మంచి ఉపాధి మార్గం బెల్ట్ షాపులే**

మంచి ఉపాధి మార్గంగా బెల్టు షాపులను ఎంచుకుంటున్నారు అంటే పరిస్థితి ఎంత దిగజారిపోయిందో అర్థం చేసుకోవచ్చు. కిరాణా షాపుల్లో నిత్యవసర సరుకులు అమ్మడం ద్వారా లాభాలు ఏమి ఉండకపోవడంతో కిరాణా షాపులు కూడా బెల్ట్ షాపులు గా మారిపోతున్నాయి. ఒక్కొక్క క్వార్టర్ సీసాపై 20 నుండి 30 రూపాయలు లాభం



రావడంతో, ఎవరు ఎలా చస్తే మాకేంటి మా జేబులైతే నిండుతున్నాయి అంటూ..., ఈ దందానే బాగుంది అంటున్నారు.

**గాడుపు ఉన్నప్పుడే....**

గాడుపు ఉన్నప్పుడే తూర్పారబెట్టాలి అన్నట్టు, వైన్ షాప్ యజమానులే బెల్ట్ షాపుల్ని ప్రోత్సహించడం గమనార్హం. లైసెన్స్ ఉన్న వైన్ షాప్ కౌంటర్లో జరిగే లావాదేవీల కంటే, బెల్ట్ షాపుల ద్వారా జరిగే అమ్మకాలు ఎక్కువ ఉండడంతో, ఇదే అదనగా బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్నారు. వైన్ షాపులో నిర్ణీత సమయంలోనే అమ్ముకోవాల్సి ఉంటుంది, కానీ బెల్ట్ షాపులు నేడు ఎనీ టైం మందు %ూవీ% ల మాదిరి పనిచేయడంతో ఎప్పుడంటే అప్పుడు యువత మద్యం మత్తులో ఊగిపోతున్నది. తద్వారా ఎన్నో సంసారాలు రోడ్డున పడుతున్నాయి. ఎందరో మహిళల తాళిబొట్లు తెగి పడుతున్నాయి. మద్యం మహమ్మారిని తరిమి కొడితే బాగుండు అని మహిళా లోకం ఎదురుచూస్తున్నది.

కంప్లైంట్ ఇస్తే చర్యలు ఉంటాయి పెద్దపల్లి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీ మహిపాల్ రెడ్డి.

3 వైన్ షాపులు....36 బెల్ట్ షాపులు నడుస్తున్న మాట వాస్తవమేనని, ఇది అందరికీ తెలిసిన విషయమే అని.ప్రజలు ఫలానా షాప్ తో మాకు ఇబ్బంది ఉన్నది అని కంప్లైంట్ ఇస్తే ఖచ్చితమైన చర్యలు తీసుకుంటామని, మౌనంగా ఉండడం వల్ల ప్రజలు కూడా దానిని సమర్థించినట్టే కదా..అంటూ . మాకు మేము గా చర్యలు తీసుకోలేము అని తమ నిస్సహాయతను తెలియజేయడం జరిగింది.

..........

ఏది ఏమైనా గత ప్రభుత్వంలో బెల్టు షాపుల ద్వారా మద్యం ఏరులై పారిందని విమర్శించిన నాయకులు నేడు అధికార పీఠంపై ఉన్నా కూడా.... మధ్యాన్ని నిషేధించడం మాట అటు ఉంచితే... బెల్ట్ షాపులను నిషేధించి కూడా అమలు చేయకపోవడంపై ప్రజలు కన్నెర్ర చేస్తున్నారు... మహిళలు కారాలు మీరాలు నూరుతున్నారు. బెల్ట్ షాపులు బంద్ అయితే బాగుండు అని కోరుకుంటున్నారు.

## గోలి సోడా ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం నేడే



**- విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు ఆహ్వానం**

**ధర్మారం, జనవరి, 30 (ది క్రైమ్ న్యూస్):** ఏ1 దోస్తీ గోలి సోడా ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ఆహ్వానం పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో నూతన ఏ1 దోస్తీ గోళీ సోడా ఫ్యక్టరి శుక్రవారం రోజున ప్రారంభోత్సవ ఆహ్వాన పత్రికను ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు అందించి ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి దేవేందర్ రెడ్డి, బద్దం నరసింహారెడ్డి, రేవెల్లి శ్రీనివాస్ చారి, ఈదుల రాజేందర్ రెడ్డి, చింతల ప్రతాపరెడ్డి, జగన్మోహన్ రెడ్డి, సూరారం గోపాల్ రెడ్డి, రాజేశం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుపై విచారణ

**ముత్తారం.జనవరి.30.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామంలో ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుపై గోదావరిఖని ఎసిపి మడత రమేష్, ముత్తారం ఎస్ఐ గోపతి నరేష్ తో కలిసి గురువారం విచారణ చేపట్టినట్లు సమాచారం.అడవీశ్రీరాంపూర్ గ్రామానికి చెందిన ఇసంపల్లి సంతోష్ అనే వ్యక్తి ముత్తారం మండల కేంద్రానికి చెందిన పారనంది కొమురయ్య అనే వ్యక్తిని కులం పేరుతో దూషించగా, కొమురయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముత్తారం పోలీస్ స్టేషన్లో ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు చేశారు.ఈ కేసుపై ఎసిపి మడత రమేష్,ఎస్ఐ గోపతి నరేష్ విచారణ చేపట్టినట్లు సమాచారం.

## పోలీసు శాఖలో పదోన్నతి...

**మొదటి పేజీ తరువాయి...**ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉంటామని, మానసికంగా శారీరకంగా ఒత్తిడిని దూరం చేయడానికి ప్రతి ఒక్కరూ శ్రమించాలని, మనం ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చని సిపి తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు, ఎఆర్ ఎసిపి సుందర్ రావు, ఆర్ఐ వామన మూర్తి, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లాకుంట పోచలింగం, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య అమరులకు ఘన నివాళి

**-అదనపు కలెక్టర్ డి.వేణు**



**పెద్దపల్లి, జనవరి 30 ( ది క్రైమ్ న్యూస్ )** మన దేశ స్వాతంత్ర్యం సాధన కోసం పోరాడిన సమరయోధులు, అమర వీరులకు ఘనంగా నివాళులు అర్పించినట్లు అదనపు కలెక్టర్ డి.వేణు తెలిపారు.గురువారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అమరుల దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జనవరి 30న అమరుల దినోత్సవం గా నిర్వహిస్తున్నామని, మన దేశ స్వాతంత్రం కోసం విరోచితంగా పోరాడి ప్రాణాలు కోల్పోయిన అనేక మంది అమర వీరులను స్మరిస్తూ 2 నిమిషాల పాటు మౌనం పాటించడం జరిగిందని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సూపరిండెంట్ బండి ప్రకాష్, ఎడి మైన్స్ శ్రీనివాస్, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, డివైఎస్ ఓ సురేష్ , డివిహెచ్ ఓ శంకర్, బీసీ వెల్ఫేర్ అధికారి రి రంగారెడ్డి, జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



## నూతన ఎంపిడిఓ కార్యాలయంను సందర్శించిన జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష



**పెద్దపల్లి, జనవరి 30 ( ది క్రైమ్ న్యూస్ )** నూతన ఎంపిడిఓ కార్యాలయం వద్ద అవసరమైన వసతులు ఏర్పాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం రైల్వే స్టేషన్ రోడ్ సమీపం లోని భవనంలోకి నూతనంగా తరలించిన ఎంపీడీవో కార్యాలయాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,పెద్దపల్లి ఆర్టిసి బస్సు డిపో కు ఎంపీడీవో కార్యాలయ భూమి ని అప్పగించినందున, ఎంపిడిఓ కార్యాలయాన్ని రైల్వే స్టేషన్ రోడ్డు లోని నూతన భవనంలోకి మార్చడం జరిగిందని అన్నారు. నూతన కార్యాలయం ముందు ఉన్న ఓపెన్ ప్లేస్ ను కూడా వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు.నూతన కార్యాలయం వద్ద అవసరమైన వసతులు కల్పనకు ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ అధికారులకు పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థలు, పంచాయతీ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో ఎంపిడిఓ కార్యాలయం పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో జడ్పి సీఈఓ నరేందర్,ఎంపీడీవో శ్రీనివాస్ , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో వాహన పన్నును చెల్లించాలి

### -జిల్లా రవాణా అధికారి పి. రంగారావు



**పెద్దపల్లి, జనవరి 30 ( ది క్రైమ్ న్యూస్ ) :** జిల్లాలోని వాహనదారులం దరూ సకాలంలో వాహన పన్ను చెల్లించాలని జిల్లా రవాణా అధికారి పి. రంగారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని వాణిజ్య, వాణిజ్యేతర వాహనదారులు వాహన పన్నును సకాలంలో రవాణా శాఖకు చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో సుమారు 3 వేల 120 వాహనాలు వాహన పన్ను చెల్లించకుండా తిరుగుతున్నాయని తెలిపారు.వాహన పన్నులు సకాలంలో చెల్లించని యెడల వాహన తనిఖీలలో భాగంగా పట్టుకుంటే చెల్లించాల్సిన వాహన పన్నుపై అపరాధ రుసుము మొదటి నెల 50 శాతం, రెండవ నెల 100 శాతం, మూడవ నెల 200 శాతం అదనంగా వసూలు చేయబడుతుందని జిల్లా రవాణా అధికారి పి.రంగారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు .

## పచ్చునూరులో మహాత్మా గాంధీకి నివాళులర్పించిన బిజేపి నాయకులు



**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం పచ్చునూర్ లో బిజెపి మండలాధ్యక్షులు కంది రాజీ రెడ్డి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ 77వ వర్ధంతిని పురస్కరించుకుని నాయకులు గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం కంది రాజిరెడ్డి మాట్లాడుతూ......మాహత్మాగాంధీ స్వాతంత్ర్య కోసం భారతదేశానికి చేసిన సేవలను గుర్తు చేశారు.కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గోపు మధుసూదన్ రెడ్డి,బిజెపిమాజీ మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్, కనుకుంట్ల ఆంజనేయులు, మడ్డి రాకేష్, కూరాకుల రాజు, ఉయ్యాల శశిధర్,బండి కొమురయ్య, నీలం రాజయ్య, పిన్నింటి మోహన్ రెడ్డి, కంది లక్ష్మారెడ్డి, ముత్తునూరి.కొమరయ్య, ననవేని భూమయ్య, నన్నవేని కొమురయ్య, ఎడ్ల సంజీవ్, కొమ్మగళ్ళ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి దుద్దిళ్లకు ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అల్గునూర్ చౌరస్తా వద్ద దావోస్ పర్యటనను విజయవంతంగా ముగించుకొని రాష్ట్రానికి చేరుకుని కరీంనగర్ జిల్లా కేంద్రానికి వచ్చిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖామాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పార్టీశ్రేణులతో కలిసి ఘనస్వాగతం పలికి శాలువా కప్పి ఇండోర్ పూలమొక్క అందజేశారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ జిల్లా కార్యాలయ ఇంచార్జీ గోపు మల్లారెడ్డి,బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, తమ్మనవేణి రమేశ్ యాదవ్, కంది లక్ష్మినారాయణ రెడ్డి, కంది అశోక్ రెడ్డి, దుర్గాప్రసాద్, పోరండ్ల లక్ష్మారెడ్డి, నేరెళ్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయులకు నివేషణ స్థలం కేటాయించండి



**జమ్మికుంట జనవరి 30 (ది క్రైమ్ న్యూస్) :** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు సొడమల్ల యోహాన్ ఆధ్వర్యంలో జమ్మికుంట తహసిల్దార్ గట్ల రమేష్ బాబుకు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న పాత్రికేయులకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు కేటాయించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తున్న మాకు నిలువ నీడ లేక అద్దె ఇళ్లలో నానా ఇబ్బందులు పడుతున్నామని, ప్రజా పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై సంపూర్ణమైన నమ్మకం ఉందని, గతంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి పెద్ద పీట వేసిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో వర్కింగ్ జర్నలిస్టులందరికీ నివేషణ స్థలాలు అందించాలని తహసిల్దార్ ను కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మార్వో రమేష్ బాబు వారి సమస్య పరిష్కరించే దిశగా చర్యలు చేపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు భూపతి సంతోష్, జిల్లా సహాయ కార్యదర్శి దొడ్డ రాజేంద్రప్ర సాద్, హుజురాబాద్ డివిజన్ కార్యదర్శి ఏబూషి సంపత్, సహాయ కార్యదర్శి ఖాజా ఖాన్, రవికృష్ణ రచ్చ, నాగపురి రాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటాం

**- కాంగ్రెస్ నాయకులకు పాలాభిషేకం**

**- దళిత బంధు సాధన సమితి హుజురాబాద్ కమిటీ ఇంచార్జి కోలుగూరి సురేష్, నరేష్**



**హుజురాబాద్ జనవరి 30 (ది క్రైమ్ న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏదైతే నిన్న రెండో విడత దళిత బంధు పథకం ద్వారా ఎంపికై వారి వారి ఎకౌంట్లో ఉన్నటువంటి డబ్బులను తక్షణమే ఫ్రీజింగ్ ఎత్తివేయాలని జారీ చేసిన ఉత్తర్వులను దళిత బంధు సాధన సమితి హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జి కోలుగూరి సురేష్ ప్రకటనను స్వాగతిస్తున్నట్లు తెలిపారు.
గత సంవత్సర కాలంగా ఎన్నో శాంతియుత మార్గాల ద్వారా దళిత బంధు సాధన సమితి ఆధ్వర్యంలో హుజూరాబాద్ లో రెండో విడత దళిత బంధు నిధులు ఏదైతే లబ్ధిదారుల ఖాతాల్లో ఉన్నాయో ఫ్రీజింగ్ ఎత్తివేసినట్లు ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ రాష్ట్ర మంత్రివర్గానికి అలాగే ప్రభుత్వానికి దళిత బంధు లబ్ధిదారులకు మధ్య వ్యవహరించిన హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఒడితల ప్రణవ్ బాబు రాష్ట్ర మంత్రి మండలికి అలాగే ఉద్యమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నాం. దయచేసి ఏదైతే దళితబంధు నిధులు మంజూరు చేయాలనీ ఉత్తర్వులు జారీ చేశారో అదేవిధంగా ఖాతాలో ఎలాంటి చరితలు లేకుండా తక్షణమే నిధులు విడుదల చేయాలని కోరారు అలాగే ఎన్నికల కోడ్ తో సంబంధం లేకుండా చివరి దళిత బంధు లబ్ధిదారుడికి న్యాయం జరిగే వరకూ పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వమే తీసుకోవాలని కోలుగూరిసురేష్ అన్నారు....ఉద్యమం ఆపేది లేదని ఖచ్చితంగా లబ్ధిదారులకు మంజూరైన డబ్బులను జిల్లా కలెక్టర్ వారికీ పూర్తిగా అందించేలా న్యాయం జరిగే విధంగా చూడాలని తెలిపారు ఇప్పుడు గ్రౌండింగ్ చేసి తక్షణమే ప్రారంభించి ప్రతి చివరి లబ్ధిదారునికి మంజూరు చేసే వరకు సాధన సమితి బాధ్యత తీసుకుంటుందని తెలిపారు దళితుల జీవితాల్లో వెలుగు నింపిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వనికి సాధన సమితి తో పాటు నియోజకవర్గం లో ఉన్న ప్రతి ఒక్క లబ్ధిదారుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కి కట్టుబడి ఉంటామని అతి త్వరలో దళితబంధు విజయోత్సవ సభ ఏర్పాటు చేసుకొని నాయకులను సన్మానించు కుంటామని తెలిపారు దళితబంధు సాధన సమితికి మద్దతుగా నిలిచినా ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.దళితబంధు సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కొగిలా మహేష్ దర్శనాలు శ్రీనివాస్, హుజురాబాద్ దళిత బంధు సాధన సమితి నాయకులు కోలుగూరి నరేష్ ఆకాష్ బిక్షపతి ఉదయ్ రమేష్ రీటా సరిత అరుణ సౌజన్య విజయ్ శ్రీకాంత్ రాజేష్ సందీప్ ప్రశాంత్ జ్యోతి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ముత్తారంలో పౌర హక్కుల దినోత్సవం



**ముత్తారం.జనవరి.30.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలం కేంద్రంలో సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామాల్లో ఎవరైనా దళితులను అంటరానివారిగా చూస్తే చర్యలు తప్పవని,మూఢనమ్మకాలపై, ఆలయాల్లోకి నిషేధించడం,దళితులను చిన్న చూపు చూసి దూషించిన చట్టపరంగా కేసులుంటాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐలు రాజబాబు,సాయి,కానిస్టేబుల్ అశోక్,ఆశాలు,గ్రామస్తులు పాల్గొన్నారు.


### మృతుల కుటుంబాలకు

## బియ్యం, నగదు పంపిణీ



**జమ్మికుంట జనవరి 30 (ది క్రైమ్ న్యూస్) :** జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన మృతుల కుటుంబాలకు పిఎంకె ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ తో పాటు నగదు అందజేశారు.జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామానికి చెందిన పుల్లూరీ ఓదెలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబానికి గురువారం రోజున పిఎంకె ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ ఆదేశాల మేరకు పుల్లూరి ఓదెలు కుటుంబానికి 50 కిలోల బియ్యంతో పాటు 2500 నగదు ను అందించారు.అదేవిధంగా గ్రామానికి చెందిన పింగిలి శ్రీకాంత్ కూతురు లక్కీ ఇటీవల అనారోగ్యంతో చనిపోగా వారి కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పిఎంకె ఫౌండేషన్ నిర్వాహకులు పల్లె రవి గౌడ్ ,గండి రంజిత్ కుమార్ గౌడ్ ,గిరవేన రాజయ్య, యాదవ్ గిరవేన బిక్షపతి యాదవ్, బండారి శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

## అహింస వాదంతో బ్రిటిష్ సామ్రాజ్యాన్ని తరిమికొట్టిన ఉద్యమ నేత మహాత్మా గాంధీ



**కరీంనగర్ టౌన్, జనవరి30(ది క్రైమ్ న్యూస్):** జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా నేడు కరీంనగర్ నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కరీంనగర్ సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు.అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఆనాడు ఉప్పు సత్యాగ్రహంతో అహింసా మార్గంలో ఈ దేశ స్వాతంత్ర ఉద్యమానికి నాందిపలికిన మహా నాయకులు మహాత్మా గాంధీ , ఈ దేశాన్ని ఆక్రమించిన బ్రిటిష్ సామ్రాజ్యాన్ని తరిమికొట్టడానికి కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకులు ఏవో హ్యూమ్ తో కలిసి ఉద్యమాన్ని నడిపి ఈ దేశ ప్రజలకు స్వేచ్ఛ వాయువులను అందించిన మహాత్మా గాంధీ అని, ఆ మహానేతను చంపిన కాటిసీను పూజిస్తూ నేడు ఈ దేశంలో కొంత మంది దుర్మార్గులు వారి భావజాలాన్ని దేశ ప్రజలపై చూపించే ప్రయత్నం చేస్తున్నారని, ప్రజాస్వామ్య వాదులంతా ఏకమై మహాత్మా గాంధీ చూపిన బాటలో నడవాలని వారి ఆశ సాధనకు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గుండటి శ్రీనివాస్ రెడ్డి, మామిడి సత్యనారాయణ రెడ్డి, వాడ వెంకట్ రెడ్డి,తాజుద్దీన్, శ్రవణ్ నాయక్,తమ్మడి ఎజ్రా,దన్న సింగ్,దండి రవీందర్,మసుమ్, ఖలీల్, భారీ, బషీర్,కుర్ర పోచయ,అస్తపురం రమేష్,చెర్ల పద్మ, అస్తపురం తిరుమల, మహాలక్ష్మి,ఊరడి లత, జ్యోతి రెడ్డి,అజయ్,రాజకుమార్,సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

---

## 9వ డివిజన్ ఆటోనగర్‌లో రహదారిని కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోండి



**కరీంనగర్ టౌన్, జనవరి 30(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ నగరపాలక సంస్థ 9వ డివిజన్ ఆటోనగర్ లో రహదారిని కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ రాంపూర్ బిజెపి నేత మాసం గణేష్ , స్థానిక ప్రజలు కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పాయి కి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కలిసి వినతిపత్రం సమర్పించారు. కొన్నిళ్లుగా ఆటోనగర్కు వెళ్లడానికి స్థానిక ప్రజలు ఉపయోగిస్తున్న రహదారిని మూసి వేయడానికి ప్రయత్నించారని తెలిపారు. ఈ విషయంపై లోగడ 12రోజుల క్రితం విషయాన్ని కమిషన్ దృష్టికి తీసుకువెళ్తే టౌన్ ప్లానింగ్ అధికారులను పంపి రహదారిని యధావిధిగా కొనసాగే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. కానీ రహదారి స్థలం వద్ద అడ్డుగా అక్రమ కట్టడం కోసం ఆ ప్రాంతంలో వేసిన ఇసుక సిమెంట్ బ్రిక్స్ తో ప్రజలు రాకపోకలు కొనసాగించడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అందుకే రహదారి కి అడ్డుగా ఉన్న నిర్మాణ సామాగ్రిని తొలగించడానికి చర్యలు తీసుకొని, యధావిధిగా రహదారిని కొనసాగించే చర్యలు చేపట్టాలని కమిషనర్ కి వారు విజ్ఞప్తి చేశారు . అలాగే రహదారిని కబ్జా చేయడానికి ప్రయత్నించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మాసం గణేష్ ఈ సందర్భంగా కోరారు.

---

# దశాబ్దాల కల సాకారమయ్యేది ఎన్నడు..?

**-దశాబ్దాల కల సాకారమయ్యేది ఎన్నడు..??**




అరవై ఏళ్లలో తెలంగాణ రాష్ట్ర కల సాకారం అయింది.. అయితే నలభై ఏళ్లుగా పోరాడుతున్నా.. కనీసం మండలాన్ని ఆ ప్రాంతం సాధించుకో లేపోవడం నిజంగా దౌర్భాగ్యకరం..పెద్దపల్లి జనవరి 31 ( ది క్రైమ్ న్యూస్ ) అన్ని సౌకర్యాలు, అర్హతలు ఉన్నా.. ఏళ్ల తరబడి నిరాదరణకు గురవుతున్న ప్రాంతమే పొత్కపల్లి ..ఏం తక్కువ మా గ్రామానికి.. ఎందుకు మండల కేంద్రం కావడం లేదని.. ఇక్కడి ప్రజలు సూటిగా ప్రశ్నిస్తున్నారు..1985లో ఎన్టీ రామారావు పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా మండల వ్యవస్థ ఏర్పాటు చేసిన క్రమంలో, అనేక విశిష్టతలు ,ప్రత్యేకతలకు నిలయమైన పొత్కపల్లి సైతం మండల కేంద్రంగా ఆవిర్భవిస్తుందని ప్రజలు ఆకాంక్షించారు. అయితే అప్పటి రాజకీయ వైరుధ్యాలు, సమీకరణాల కారణంగా పొత్కపల్లిని నిరాకరించడం ప్రజల పాలిట శాపంగా మారింది. గెజిట్ లో చేర్చి, జీవో సైతం వెలువరించిన అనంతరం రద్దుచేసి ఓదెలలో మండల కేంద్రాన్ని ఏర్పాటు చేయడం ఇక్కడి ప్రజల పాలిట క్రూర పరిహాసంగా మారింది. నాటినుండి ఇక్కడి ప్రజలు తమ ఆకాంక్ష నెరవేరాలని పోరాడుతూనే ఉన్నారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ప్రజా ప్రభుత్వమైనా తమ ఆకాంక్షను గుర్తించి న్యాయం చేస్తుందని ఇక్కడ ప్రజలు విశ్వసిస్తున్నారు.ప్రభుత్వం నూతన మండలాల ఏర్పాటు ప్రక్రియను ప్రజలు స్వాగతిస్తూ, పొత్కపల్లికి చెందిన విశిష్టతలను పరిగణించి, ఇక్కడ మండల కేంద్రం ఏర్పడాలని వారు కోరుతున్నారు.ఇక్కడ నిజాం కాలం నాటి నుండి రైల్వే స్టేషన్ ఉంది. రైల్వేను ఉపయోగించుకొని రైతులు తాము పండించిన మిర్చిని నాగపూర్ లాంటి మార్కెట్లలో అమ్ముకునేవారు. శాంతి భద్రతలను పర్యవేక్షించే పోలీస్ స్టేషన్, జాతీయ బ్యాంక్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు శాఖలు ఉన్నాయి. ఇది 30కి పైగా గ్రామాలకు వాణిజ్య కూడలిగా కొనసాగుతున్నది. అతిపెద్ద వారసంత ఉంది. చుట్టూ 50 గ్రామాల ప్రజలకు ఏకైక వినోద కేంద్రంగా ఇక్కడ ఒకప్పుడు సినిమా థియేటర్ ఉండేది. పొత్కపల్లి 20 గ్రామాలకు పోస్టల్ కేంద్రంగా ఉంది.ప్రస్తుత ఓదెల మండలం సైతం ఇక్కడి కేంద్రంగానే పనిచేస్తుంది. రైతులకు సౌలభ్యంగా మార్కెట్ యార్డ్ నిర్మాణమై ఉంది. ఒకప్పుడు రైస్ మిల్లు, నూనె మిల్లులు చుట్టూ ఉన్న అనేక గ్రామాల ప్రజలకు కల్పతరువుగా ఉండేవి. పెద్దపల్లి పరిధిలో ఏర్పాటైన అతి ముఖ్యమైన టెలిఫోన్ ఎక్స్చేంజి ఇప్పటికీ ఉంది. చుట్టూ ఐదు గ్రామాల ప్రజలకు కేంద్రంగా ఇక్కడ విశాలమైన మైదానంతో హైస్కూల్ ఉంది. గతంలో ఇక్కడ సహకార జూనియర్ కళాశాలను సైతం నెలకొల్పారు. ఒకవైపు మానేరు నది తో ప్రకృతి రమణీయత, మరోవైపు పచ్చని పంట పొలాలు వైవిధ్యంతో కూడిన పంటలకు నిలయమైన పొత్కపల్లి గ్రామం ,మండలం కేంద్రంగా ఏర్పడితే ఇక్కడి ప్రజలకు మరింత సౌకర్యంగా, ప్రయోజనకరంగా ఉంటుంది. నూతన ప్రభుత్వం, గతంలో ఇక్కడ జరిగిన రాజకీయ తప్పిదాలను సరిదిద్దాలని , స్థానిక నాయకులు సైతం తమ రాజకీయ భావజాలాలను పక్కనపెట్టి ప్రజల 40 ఏళ్ల చిరకాల వాంఛను సాకారం చేయడానికి కృషి చేసి విజయం సాధించాలని ఆశిస్తున్నమన్నారు .

---

## కోడ్ ఉల్లంఘన నిభందనలు పాటించేలా చర్యలు తీసుకోవాలి




**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలో రాజకీయ పార్టీలకు సంబందించిన కోడ్ ఉల్లంఘన విషయంలో నిబంధనలు పాటించేలా మండలంలోని రాజీవ్ రహదారి వెంట ఉన్న రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు, హోర్డింగ్ లు, గోడ రాతలను తొలగించి, స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద కమాన్ పై పార్టీ గుర్తులతో ఉన్న స్టిక్కర్ లను కూడా తొలగించి కోడ్ ఉల్లంఘన నిబంధనలు పాటించేలా వివిధ రాజకీయ పార్టీలకు నాయకులకు అవగాహనా కార్యక్రమాలను నిర్వహించాలని కోరాతూ బిజేపి నాయకులు తహసీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ అందుబాటులో లేకపోవడంతో ఇన్వార్డ్ సెక్షన్ లో పిర్యాదు పత్రాన్ని సమర్పించారు.కార్యక్రమంలో బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి,కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బోనాల మోహన్,బీజేవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్,ఓబీసీ మోర్చా అధ్యక్షులు దుర్సెట్టి రమేష్,మండల కార్యదర్శి సునీల్ రెడ్డి, అందె శేఖర్, బుడిగె మహేష్,ఉప్పులేటి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీకి ఘన నివాళి



**జమ్మికుంట జనవరి 30 (ది క్రైమ్ న్యూస్) :** జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా జమ్మికుంట ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలో గాంధీ చౌరస్తాలో గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశం బ్రిటిష్ వారి నుండి విముక్తి పొందడంలో మహాత్ముని పాత్ర వెలకట్టలేదని అన్నారు. ఈరోజు భారతదేశ ప్రజలు, ప్రపంచ దేశాల నాయకులు గాంధీ సిద్ధాంతాన్ని అనుసరిస్తున్నారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ నాయకులు జమ్మికుంట మండల ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షులు ఎలిమిల్ల రాజేంద్ర ప్రసాద్,జమ్మికుంట పట్టణ ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షులు కే.ఆర్.వి.నర్సయ్య ,జమ్మికుంట మండల ఆర్య వైశ్య మహాసభ కార్యదర్శి వ్యాంసాని రమేష్, కోశాధికారి గందె ప్రవీణ్ కుమార్,జమ్మికుంట పట్టణ ఆర్య వైశ్య మహాసభ కార్యదర్శి బాదం సురేష్ బాబు,కోశాధికారి భూపతి సంపత్ కుమార్ మరియు జిల్లా నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## గాంధీ విగ్రహానికి పాలాభిషేకం...

**జమ్మికుంట జనవరి 30 (ది క్రైమ్ న్యూస్) :** గాంధీ వర్ధంతి సందర్భంగా జమ్మికుంట గాంధీ చౌరస్తాలో గాంధీ విగ్రహానికి వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం, పూలమాలలతో నివాళులు అర్పించడం జరిగింది. వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ చేయడం జరిగింది ఇందులో వాసవి వనిత క్లబ్ అధ్యక్షులు. కార్యదర్శి ట్రెజరీ, వాసవి వనిత క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి మాజీ ఉపసర్పంచ్ ఆర్థిక సాయం



**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు గీకురు రాములు తల్లి నర్సవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా గురువారం మాజీ ఉపసర్పంచ్ పొన్నం అనీల్ గౌడ్ స్థానిక నాయకులలో కలిసి భాదిత కుటుంబాన్ని పరామర్శించి తనవంతు ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో నాయకులు బౌత్ గంగాధర్, కోలిపాక రాజమౌళి, బీనపల్లి శ్రీనివాస్, బీనపల్లి బాలయ్య, రావుల మల్లేశం, బీనపల్లి మొండయ్య, పార్నంది సంపత్, కామేర సంపత్,ధరిపల్లి వేణు కుమార్,సుధగోని సదయ్య,చంద్రయ్య, కనకరాజేశం,లక్మినాథ్,ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన అంగన్వాడీలకు సన్మానం



**ముత్తారం.జనవరి.30.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలోని ఓడేడు,అడవి శ్రీరాంపూర్ గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో టీచర్లుగా పని చేసి పదవీ విరమణ పొందిన రాజమల్లమ్మ,రాజమ్మలను గురువారం అంగన్వాడీ టీచర్ల మండల ఇన్చార్జి శోభ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. ముత్తారం మండలంలోని అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ వర్ధంతి పురస్కరించుకుని ఘన నివాళులు



**కరీంనగర్ టౌన్, జనవరి30(ది క్రైమ్ న్యూస్):** మహాత్మా గాంధీ 77వ వర్ధంతి పురస్కరించుకొని కరీంనగర్ నగరంలోని గాంధీ రోడ్ లో మహాత్మా గాంధీ విగ్రహానికి పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి పెద్ది వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సంఘం నేతలు పూలమాలవేసి ఘన నివాళులు.అనంతరం వికలాంగులకు మరియు వీరబ్రహ్మేంద్రం వృద్ధ ఆశ్రమంలో పండ్లు బిస్కెట్లు సుమారు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి పెద్ది వేణుగోపాల్, కోశాధికారి వెంకటేష్ సుద్దాల కార్యదర్శి. శ్రీకాంత్ పట్టణ సంఘం జిల్లా యువజన అధ్యక్షులు తనకు సాయి కృష్ణ ప్రధాన కార్యదర్శి కన్న సాయి పాతబజార్ అభ్యుదయ సంఘం అధ్యక్షులు నాలుమాచు విజయ్ మంచాల రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక మాఫియా అక్రమాలకు బ్రేక్

### -రికార్డులు సమర్పించాలని సుప్రీంకోర్టు ఆదేశం



**పెద్దపల్లి జనవరి 31 (ది క్రైమ్ న్యూస్ ) :** మానేరు నదిలో ఇసుక త్రవ్వకాలు మరియు రవాణా చట్ట విరుద్ధమని ఎన్జీటీ ఇచ్చిన తీర్పుపై స్టే కోరుతూ ప్రభుత్వం సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ పై విచారణ జరిపి సుప్రీం కోర్టు కీలకమైన ఆదేశాలు జారీ చేసింది. ఇసుక మాఫియా అక్రమాలకు చెక్ పెట్టే రీతిలో, స్టాక్ యార్డులలో ఇసుక నిల్వలు మరియు వాటి రవాణాకు సంబంధించిన రికార్డులన్నీ ఆరు వారాల్లోగా సుప్రీంకోర్టులో సమర్పించాలని ఆదేశాలు జారీ చేసింది.ఈ సందర్భంగా కనగర్తి గ్రామానికి చెందిన ఎన్జీటీ పిటిషన్ దారు చిటికేసి సతీష్ కుమార్ మాట్లాడుతూ.. మానేరు నదిలో కరీంనగర్, పెద్దపల్లి ,భూపాలపల్లి జిల్లాల పరిధిలో టిఎస్ఎండిసి ఆధ్వర్యంలో వివిధ ఇసుక రీచ్ లలో కొనసాగు తున్న ఇసుక రవాణా లెక్కలు బహిరంగంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.పర్యావరణ చట్టాలకు విరుద్ధంగా చెక్ డ్యాముల ముసుగులో డీసిల్టేషన్ పేరుతో జరుగుతున్న అక్రమ ఇసుక త్రవ్వకాలు, రవాణాపై తాము సాగించిన న్యాయ పోరాటం ఫలితంగా ఎన్జీటీ ఇసుక క్వారీలను రద్దు చేస్తూ గత సంవత్సరం మే నెలలో సంచలన తీర్పు ఇచ్చిందని పేర్కొన్నారు. అయితే మానేరు తీర ప్రాంత రైతాంగం జీవనోపాదులను పరిరక్షించాల్సిన నూతన ప్రభుత్వం ఈ తీర్పుపై సుప్రీంకోర్టులో అప్పీల్ కు వెళ్లి ఇసుక దందాను యధాతథంగా కొనసాగిస్తున్నదని ఆరోపించారు.అంతేకాకుండా ఎలాంటి లెక్కా పత్రం లేకుండా, ఎలాంటి నిబంధనలు పాటించకుండా మానేరులో ఇష్టారాజ్యంగా విధ్వంసం కొనసాగుతున్నదని, ప్రభుత్వ అండదండలతో ఇసుక మాఫియా గతంలో కంటే మరింత తీవ్రంగా దోపిడీకి పాల్పడుతున్నదని ఆయన ఆరోపించారు. సుప్రీంకోర్టులో 27 జనవరి రోజున తాము చేసిన వాదనల ఫలితంగా స్టాక్ యార్డ్ ల నుండి తరలించిన ఇసుక నిల్వలకు సంబంధించిన వివరాలన్నీ ఆరు వారాల్లోగా ఉన్నత న్యాయస్థానంలో సమర్పించాలని రాష్ట్ర మైనింగ్ శాఖను సుప్రీం కోర్ట్ ఆదేశించిందని ఆయన తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం మరియు అధికారులు ఇసుకకు సంబంధించిన లెక్కలను పారదర్శకంగా ప్రజల ముందు ప్రకటించి తమ నిజాయితీని నిరూపించుకోవాలని కోరారు.జాతీయ హరిత ట్రిబ్యునల్ (ఎన్జిటి)గత ప్రభుత్వ అక్రమాలకు చెంపపెట్టుగా మైనింగ్ , ఇరిగేషన్ శాఖలకు జరిమానా విధించడంతోపాటు మానేరు నదిలో జరిగిన విధ్వంసాన్ని లెక్క కట్టి గోదావరి రివర్ మేనేజ్మెంట్ బోర్డ్ కు జరిమానా మొత్తాన్ని జమ చేయాలని ఆదేశించగా, దానిని అమలు చేయాల్సిన ప్రస్తుత ప్రభుత్వం సుప్రీంకోర్టులో అప్పీల్ కు వెళ్లి తీర్పు పై స్టే కోరడం శోచనీయమని అన్నారు.ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి ఇసుక మాఫియాను అడ్డుకుంటామని తనుగుల వద్ద మానేరు తీర రైతాంగ ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టు కోవాలని ఆయన కోరారు. మానేరు తీర ప్రాంత నియోజక వర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రులు, శాసనసభ్యులు ఇసుక మాఫియాను నిలువరించి ప్రజలకు మేలు చేయాలని ఆయన సూచించారు.సాధారణ రైతుగా తాను చేస్తున్న ఉన్నత న్యాయ పోరాటానికి పర్యావరణ వేత్తలు, మేధావులు, మానేరు తీర రైతాంగ ప్రజలు అందరూ అండగా నిలబడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## కార్యదర్శులకు టీబీ ముక్త్ గ్రామపంచాయతీపై శిక్షణ





**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో భారత ప్రభుత్వం చేపట్టిన టీబి ముక్త్ గ్రామపంచాయతీ కార్యక్రమంలో భాగంగా గురువారం ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులకు టీబి ముక్త్ గ్రామపంచాయతీపై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎంపీడీఓ వి.వరలక్ష్మి మాట్లాడుతూ..... ప్రతి ఒక్కరూ క్షయ వ్యాధిపై అవగాహన కలిగి ఉండి మండలంలోని అన్ని గ్రామాలను టీబి ఫ్రీ గ్రామాలుగా మార్చడానికి అందరి సహాయ సహకారాలు అవసరమని తెలిపారు.ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్టు ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లాను టీబి రహిత జిల్లాగా చేయడానికి జిల్లా క్షయ నివారణ విభాగం, జనరల్ హెల్త్ స్టాప్ తో కలిసి కొత్త కేసులను గుర్తించేందుకు ఉన్న కేసులను సక్రమంగా మందులు వాడి ట్రీట్మెంట్ సక్సెస్ రేట్ పెంచేందుకు పి ఆర్ ఐ ఇన్స్టిట్యూషన్స్ తో కలిసి గ్రామాలలో టీబీ వ్యాధిపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ ద్వారా టీబి ఫ్రీ పంచాయతీలుగా చేయడానికి కృషి చేస్తామని ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్ జిల్లా అధికారి ప్రభాకర్ తెలియజేశారు.కార్యక్రమంలో ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్ జిల్లా అధికారి ప్రభాకర్ ,ఎంపీడీఓ వరలక్ష్మి,మండల వైద్యాధికారి సౌమ్య,ఎంపీఓ కిరణ్ కుమార్, సురేందర్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్



**పెద్దపల్లి, జనవరి 31 ( ది క్రైమ్ న్యూస్ ) :** జూలపల్లి మండల కేంద్రానికి చెందిన గంగిపెల్లి ఎల్లయ్య అనారోగ్య కారణాల చేత ఇటీవలే మరణించగా విషయం తెలుసుకున్న పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ గురువారం స్థానిక నాయకులతో కలిసి వారి ఇంటికి వెళ్లి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, నేనున్నా స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా 5000ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబానికీ అండగా ఉంటామనితెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జూలపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు పొలగాని సతీష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మెండ మల్లేశం, మేర శ్రీను, కోడూరి మహేష్, వంగపల్లి వెంకటరమణ, మహమ్మద్ అంకూస్, గంగిపెల్లి నారాయణ గంగిపెల్లి శ్రీనివాస్ గంగిపల్లి శంకరయ్య గంగిపల్లి సంపత్ అబ్బుమియా అలువాల భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## సింగిల్ విండో డైరెక్టర్ మల్లారెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



**శంకరపట్నం(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం రాజాపూర్ కు చెందిన సింగిల్ విండో డైరెక్టర్ బుచ్చు మల్లారెడ్డి కొంతకాలంగా బ్రెయిన్ స్ట్రోక్, ఫిట్స్, ఇతర ఆరోగ్య సమస్యలతో కరీంనగర్ లోని చెల్మెడ ఆలో చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ గురువారం ఆసుపత్రికి వెళ్లి బుచ్చు మల్లారెడ్డిని పరామర్శించారు. మల్లారెడ్డి ఆరోగ్య పరిస్థితిని వైద్యులనడిగి తెలుసుకుని వైద్యులకు తగు సూచనలు చేశారు.రాజకీయాల్లో ఎంత బిజీగా ఉన్నా ఆసుపత్రిని సందర్శించి బాధితుడి పట్ల సేవా భావాన్ని చాటుకున్నారు.ఎమ్మెల్యే కవ్వంపల్లితోపాటు మానకొండూర్ మండల కాంగ్రెస్ నాయకులు ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, రెమిడి శ్రీనివాస్ రెడ్డి తదితరులు మల్లారెడ్డిని పరామర్శించారు.

## రోడ్డు ప్రమాద బాధితుడైన సీనియర్ జర్నలిస్ట్ రాజశేఖర్‌ను పరామర్శించిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు



**పెద్దపల్లి జనవరి 31 ( ది క్రైమ్ న్యూస్ )** కాల్వశ్రీరాంపూర్ మండలం చిన్న రాత్ పల్లి గ్రామానికి చెందిన జర్నలిస్ట్ బందెల రాజశేఖర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా గురువారం రోజున రాజశేఖర్ని స్థానిక ఎమ్మెల్యే పరామర్శించి ఆర్దిక సాయాన్ని అందించారు అనంతరం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్,మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి, మరియు మాజీ జడ్పీటీసీ లంక సదయ్య,మండల అధ్యక్షులు గజనవేన సదయ్య,సింగిల్ విండోచైర్మన్ చదువు రాంచంధర్ రెడ్డి, సబ్బానీ రాజమల్లు,తుల మనోహర్ రావు,ఎండీ మునీర్, పులి ఇంద్రకరణ్ రెడ్డి,సోనాయిటెంకం శివ, సునీల్ రావు,మాదాసు సతీష్,మరియు మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు మరియు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## 420 హామీలను నెరవేర్చేలా చూడండి బాపుజీ

**కరీంనగర్ జనవరి 31 ( ది క్రైమ్ న్యూస్ )** కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలను నెరవేర్చేలా చూడండి బాపూజీ అంటూ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చి నిరసన చేపట్టారు.బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు రామడుగు మండలంలోని గోపాల్ రావు పేట గ్రామంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూడూరి మణెమ్మ మల్లేశం ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి 420 హామీలను నెరవేర్చాలని గ్రామంలోని గాంధీజీ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మణెమ్మ-మల్లేశం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 420 రోజులైనా కూడా 420 హామీలను నెరవేర్చకుండా కాళీ మాటల ప్రభుత్వం గానే ఉన్నది తప్ప సామాన్యుడికి ఇప్పటికీ ఎలాంటి హామీలను కూడా నెరవేర్చలేదని అన్నారు.

### ఎన్నికల ప్రవర్తన

# నియమావళి కట్టుదిట్టంగా అమలు





**-పట్టభద్రులు, టీచర్ ఓటర్ నమోదు పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి**

**-ఎమ్మెల్సీ ఎన్నికల పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి, జనవరి 30 ( ది క్రైమ్ న్యూస్ )** శాసన మండలి సభ్యులు ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఎమ్మెల్సీ ఎన్నికల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,ఉమ్మడి కరీంనగర్ నిజామాబాద్ మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రులు, టీచర్స్ శాసన మండలి సభ్యుల స్థానానికి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందన్నారు.ఫిబ్రవరి 3న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవుతుందని, ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ, ఫిబ్రవరి 11న స్క్రూట్ ని ఫిబ్రవరి 13 లోపు ఉపసంహరణ గడువు ఉంటుందని, ఫిబ్రవరి 27న పోలింగ్ జరుగుతుందని, మార్చి 3న ఫలితాలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు.ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో పెద్దపల్లి జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని, రాజకీయ పార్టీలకు సంబంధించిన హెూల్డింగులు, వాల్ రైటింగ్ లు, జెండాలు, ప్రకటనలు తొలగించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి కౌంటింగ్ బృందాలు, ఎంసిసి బృందాలు, ఫ్లైయింగ్ స్క్వాడ్, వీ.ఎస్.టి , వీ.వి.టి మొదలగు బృందాలను వెంటనే ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. మండలాల్లో పెండింగ్ ఉన్న పట్టభద్రులు, టీచర్స్ ఓటర్ నమోదు దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్లు పరిశీలించాలన్నారు. గురుకులాలలో ప్రవేశాలకు సంబంధించి ఆన్లైన్ అడ్మిషన్లుఫిబ్రవరి 1 చివరి తేదీ ఉన్నందున విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా తాహసిల్దార్ ల వద్ద పెండింగ్లో ఉన్న ఆదాయ, కుల, నివాస, సర్టిఫికెట్లు ఈనెల 31 లోపు పూర్తిచేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు గంగయ్య ,సురేష్, తహసిల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తాం

- **మతోన్మాద బిజెపిని నిలువరిస్తాం**
- **వామపక్ష ఐక్యతను కొనసాగిస్తాం**
- **సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి**




**కరీంనగర్( ది క్రైమ్ న్యూస్ ):** సిపిఎం తెలంగాణ రాష్ట్ర మహాసభల ముగింపు సందర్భంగా స్థానిక కోతిరాంపూర్ లోని ముకుంద లాల్ మిశ్రా భవన్ లో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర మహాసభల్లో 49 తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించబడ్డాయని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటాలను ఉధృతం చేసి, గ్రామ గ్రామాన సిపిఎం ను బలోపేతం చేస్తాం అని అన్నారు. నూతన రాష్ట్ర కమిటీని ఎన్నుకోవడం జరిగిందని రాష్ట్ర కార్యదర్శిగా కామ్రేడ్: జాన్ వెస్లీ నీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని నూతన ఉత్తేజం,ఉత్సాహంతో ప్రజా సమస్యల పరిష్కారం దిశగా వామపక్ష ఐక్యతతో పోరాటాలను ఉధృతం చేస్తామని అన్నారు. కరీంనగర్ జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర మహాసభల్లో చర్చించామని ప్రధానంగా కరీంనగర్లోని డంపింగ్ యార్డ్, రైల్వే ఓవర్ బ్రిడ్జి, కొత్తపల్లి మనోహరాబాద్ రైల్వే లైన్, త్రిబుల్ ఐటీ, ఈఎస్ఐ ఆసుపత్రి, కల్పించాలని కరీంనగర్ జిల్లాలో అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను గుర్తించి అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు సాగుభూములు కేటాయిం చే వరకు పోరాడుతామని అన్నారు. కరీంనగర్ నియోజకవర్గంలో మేయర్ సునీల్ రావు, గంగుల కమలాకర్ ఒకరిపై ఒకరు అవినీతి ఆరోపణలు చేసుకుంటు ప్రజా సమస్యలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఇప్పటివరకు అధికారంలో మేయర్ గా సునీల్ రావు మంత్రిగా గంగుల కమలాకర్ లే ఉన్నారని వారి అవినీతినీ ఆరోపణలతో కాకుండా సాక్షాలతో బయట పెట్టాలని,దుర్వినియోగం అయినా ప్రజాధనాన్ని రికవరీ చేసే విధంగా దర్యాప్తు సంస్థలు విచారణ జరిపించాలని కోరారు.కరీంనగర్ లోని పార్కులు, చెరువులు, శిఖం తదితర కబ్జాలకు గురైన ప్రభుత్వ భూములను, రెవిన్యూ అధికార యంత్రాంగం విచారణ జరిపించి రికవరీ చేసుకుని అర్హులైన పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మతోన్మాదం పెచ్చుమీరిపోతుందని, ఈ మహాసభల్లో ప్రధానంగా మతోన్మాద బిజెపిని నిలువరించి, వామపక్ష ఐక్యతతో సామాజిక ఉద్యమాలను బలోపేతం చేస్తామని అన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ అవగాహన లేకుండా గద్దర్ పై అనుచిత వాక్యాలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బిజెపి కార్యకర్తలను తయారుచేసి, మతోన్మాద భావజాలం ఉన్న వారికే పద్మశ్రీ అవార్డులు ఇస్తామనడం విడ్డూరంగా ఉందని అన్నారు. సామాజిక ఉద్యమాల కోసం, బడుగు బలహీన వర్గాల అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయులు గద్దరని అతనికి పద్మశ్రీ ఇవ్వడం కూడా తక్కువేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని రైతు భరోసా, రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లు,మహిళలకు 2500 రూపాయల పెన్షన్, వికలాంగ , వృద్ధుల పెన్షన్లను పెంచుతామని అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి, వాగ్దానాలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని అన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో వామపక్ష ప్రజాతంత్ర వాదులను కలుపుకొని ప్రజా సమస్యలపై రాజీ లేని పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు.జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుడికం దుల సత్యం,జిల్లాకమిటీ సభ్యులు ఉప్పునూటి శ్రీనివాస్, ఇ.రమేష్,కోనేటి నాగమణి,డి. నరేష్ పటేల్,నాయకులు శ్రీనివాస్ పాల్గొన్నారు

# ఉత్కంఠగా సాగుతున్న పోలీసు క్రీడా పోటీలు





**కరీంనగర్ జనవరి 31 ( ది క్రైమ్ న్యూస్ )** ఒక జట్టుని మించి మరొక జట్టు వారి వారి నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ ముందుకు సాగుతున్నారు. ప్రత్యేక ఆకర్షణగా నిలిచి వాటర్ స్పోర్ట్స్ అయిన కేనోయింగ్ , కయాకింగ్ క్రీడలను దిగువ మానేరు జలాశయంలో నిర్వహించారు. ఈ వాటర్ స్పోర్ట్స్ ని ప్రత్యేకంగా తిలకించిన ఐజీపీ స్పోర్ట్స్ రమేష్ రెడ్డి , కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి. కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరేడ్ గ్రౌండ్ నందు మంగళవారంనాడు అట్టహాసంగా ప్రారంభమయిన మూడవ తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీసు క్రీడాపోటీలు ఎంతో ఉత్కంఠగా , ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. క్రీడాకారులు వారి వారి క్రీడల్లో నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ ముందుకు సాగుతున్నారు. గురువారంనాడు జరిగిన క్రీడంశాలు బాక్సింగ్ , కరాటే , 10 కి మీ క్రాస్ కంట్రీ , టేబుల్ టెన్నిస్ , ఇండియన్ మేడ్ సైకిల్ రోడ్ రేస్ విత్ అవుట్ గేర్ 40 కి.మీ. పురుషులు విభాగం, ఇండియన్ మేడ్ సైకిల్ రోడ్ రేస్ విత్ గేర్40 కి.మీ. పురుషులు విభాగం, ఆర్చరీ 50 మీటర్లు, 70 మీటర్లు విభాగం పురుషులు , స్విమ్మింగ్ 200 మీటర్ల ఫ్రీ స్టైల్ , స్విమ్మింగ్ 200 మీటర్ల బ్యాక్ స్ట్రోక్ , స్విమ్మింగ్ 100 మీ. బ్రెస్ట్ స్ట్రోక్ , పురుషుల యోగ 18-28 సంవత్సరాల విభాగం, 28 - 35 సంవత్సరాల విభాగం, 35 - 45 సంవత్సరాల విభాగం, 45 - 55 సంవత్సరాల విభాగాల్లో క్రీడలు జరిగాయి. ఈ రోజు జరిగిన క్రీడాంశాలలో మొత్తంగా వివిధ విభాగాల్లో పాల్గొన్న పలుజోన్ ల క్రీడాకారులకుగాను 31 బంగారు , 28 వెండి , 33 కాంస్యమొత్తంగా 92 మెడల్స్ గెలుచుకోగా వాటిని గురువారంనాడు నిర్వహించిన మెడల్ సెర్మనీ కార్యక్రమంలో విజేతలకు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మల్టీజోన్ -%×% ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి ఐపీఎస్ మరియు బజాజ్ ఎలక్ట్రానిక్స్ కేటగిరీ హెడ్ ఎం.డి. రమీజ్ హాజరై విజేతలకు పతకాలతో పాటు ప్రశంసా పత్రాలు అందించారు.







### ప్రజా సేవకునిగా అభివృద్ధికి వారధిగా ఎల్లవేళలా

## ప్రజలకు అండగా ఉంటా

**మొదటి పేజీ తరువాయి...**

నడుస్తున్నాయి అన్నారు. వెన్నంపల్లి రింగ్ రోడ్డుకు 7 కోట్లు మంజూరు చేశానని త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. హుస్సేన్ మియా వాగు ద్వారా రైతులకు సాగునీరు అందించేందుకు నాతోపాటు సారయ్య గౌడ్ కూడా అహర్నిశలు కృషి చేస్తున్నారు అన్నారు. కాల్వ శ్రీరాంపూర్ లో గతంలో 30 పడకల ఆసుపత్రి ఉండగా బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆరు పడకలుగా మారిందని ఈ విషయంపై సీఎం దృష్టికి తీసుకుపోయానని త్వరలో 30 పడకల ఆసుపత్రి అవుతుంది అన్నారు. కిష్టంపేట లో మానేరు పై బ్రిడ్జి కట్టేందుకు కూడా సీఎం రేవంత్ రెడ్డిని కలవడం జరిగిందని, బ్రిడ్జి మంజూరుకు నిధులు తప్పకుండా మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. మానేరులో గుంటి మడుగు లో చెక్ డ్యామ్ కట్టాలని రైతుల ఆకాంక్షను గత 30 ఏళ్లుగా చూస్తున్నానని, అప్పటి ఐడీసీ చైర్మన్ ఈద శంకర్ రెడ్డి గుంటిమడుగు ఎత్తిపోతల పథకం కు నిధులు మంజూరి చేయించే దశలోనే అప్పటి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అడ్డుపడ్డాడని ఈద శంకరన్నే నాకు స్వయంగా చెప్పడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. గుంటి మడుగు ప్రాజెక్టు కోసం తప్పకుండా కృషి చేస్తాను అన్నారు. 14 రోజులు 280 కిలోమీటర్లు ఈ నియోజకవర్గంలో పాదయాత్ర చేసి ప్రజల సమస్యలు తెలుసుకున్నానని ఈ నియోజకవర్గ అభివృద్ధి కోసం 13 నెలలోనే 1000 కోట్ల నిధులు సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో తీసుకు రావడం జరిగింది అన్నారు. కార్యకర్తలు ఒక్కతాటిపై ఉండి కాంగ్రెస్ పెట్టిన పలు పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్లు మినిపల ప్రకాష్ రావు, రామిడి తిరుపతి రెడ్డి, ఈర్ల స్వరూప మరియు మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మాజీ జడ్పీటీసీ లంక సదయ్య,మండల అధ్యక్షులు గజనవేన సదయ్య,సింగిల్ విండోచైర్మన్ చదువు రాంచంధర్ రెడ్డి, సబ్బానీ రాజమల్లు,తుల మనోహర్ రావు,ఎండీ మునీర్, పులి ఇంద్రకరణ్ రెడ్డి,బంగారి రమేష్, సోనాయిటెంకం శివ, సునీల్ రావు,మాదాసు సతీష్,మరియు మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు మరియు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు

## అధికారులు

## సన్నద్ధంగా ఉండాలి



మొదటి పేజీ తరువాయి...రానున్న నేపథ్యంలో ఎంపీటీసీ పరిధి చెక్ చేసుకోవాలని, ఎంపిడీఓ లు ఈ అంశం పై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. మండల స్థాయిలో అందుబాటులో ఉన్న సిబ్బంది ఎన్నికల సమయంలో ఏ బాధ్యతలను నిర్వర్తించాలో స్పష్టమైన ప్రణాళిక తయారు చేసుకోవాలన్నారు.గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి అవసరమైన బ్యాలెట్ పత్రాలు, బాక్సులు స్ట్రాంగ్ రూమ్ లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఎన్నికలు వస్తే చేయాల్సిన పనులను మండల పంచాయతీ అధికారి, ఎంపిడిఓ కలిసి లిస్ట్ ఔట్ చేసుకోవాలని, ప్రతి పనికి ఒక అధికారికి బాధ్యతలు అప్పగించాలని, అవసరమైన సిబ్బంది, మెటీరియల్ వివరాలు అందించాలని కలెక్టర్ సూచించారు. అసెంబ్లీ ఎన్నికలు, పార్లమెంట్ ఎన్నికలు, స్థానిక సంస్థ ఎన్నికలు వేరువేరుగా ఉంటాయని, స్థానికత పరిస్థితుల ఆధారంగా పోలింగ్ కేంద్రాలను విభజించాలని, క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని స్థానిక సంస్థల ఎన్నికల కౌంటింగ్ ప్రణాళికలు చేసుకోవాలని, ఎన్నికల సమయంలో బ్యాలెట్ బాక్స్ ల తరలింపుకు అవసరమైన వాహనాలు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఎన్నికల వ్యయ పరిశీలనకు అవసరమైన బృందాలు ఏర్పాటు చేసుకునే సన్నద్ధంగా ఉండాలన్నారు. అనంతరం జనవరి 29న మృతి చెందిన అంతర్గాం ఎంపీడీవో అలీముద్దీన్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ కలెక్టర్, ఎంపీడీవోలు, ఇతర అధికారులు రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. డిపిఓ వీర బుచ్చయ్య, జడ్పీ సీఈవో నరేందర్, హౌసింగ్ ఈ ఈ రాజేశ్వర్, పాల్గొన్నారు.